నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం 22
డిసెంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# కావలి టిడిపి టికెట్"కావ్య కే"

## - కృష్ణారెడ్డి ఇంట సంబరాలు



**కావలి, మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ కావలి అభ్యర్థిపై ఎట్టకేలకు ఆ పార్టీ అధిష్టానం క్లారిటీ ఇచ్చింది. ప్రముఖ పారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. దీంతో గురువారం ఆయన నివాసం లో అభిమానులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను పునికిపుచ్చుకున్న కావ్య" రాజకీయాల వైపు అడుగులు వేశారు. 2005లో రాజకీయాల్లో కి అడుగు పెట్టారు. జలదంకి ఏ పి సి సి ప్రెసిడెంట్ గా గెలిచారు. 2006 సంవత్సరంలో ఎంపీపీగా గెలిచి మండల అభివృద్ధికి కృషి చేశారు. ఈ నేపథ్యంలో ఆయన టిడిపి అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో బరిలోకి దిగనున్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయి లో ప్రణాళిక రూపొందించుకున్న ఆయన ఇక మరింత స్పీడ్ పెంచేందుకు కసరత్తు చేస్తున్నారు.

**- నెరవేరనున్న కావ్య"కల"**

కావ్య కృష్ణారెడ్డికి రాజకీయాలంటే మక్కువ.. ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందించాలన్న ఆయన తపన.. అయితే 2019 ఎన్నికల్లో ఉదయగిరి టిడిపి టికెట్టు ఆశించారు. కానీ ఆ అదృష్టం దక్కలేదు. తిరిగి 2024లో పోటీ చేయాలని భావించిన ఆయనకు టిడిపి అధిష్టానం అవకాశం కల్పించింది. దీంతో కృష్ణారెడ్డి కల నెరవేరబోతోంది. స్వతగా వ్యాపారవేత్త .. కావ్య చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టేవారు. ఈ క్రమంలో కావ్య కృష్ణారెడ్డి కావలి ప్రజలకు మరింత

మిగతా 2లో

## పేదలకు సొంత ఇంటి కల

# నెరవేరిన" వేళ"




- నెల్లూరు సిటీలో పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాల పంపిణీ
- ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు
- ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్

2లో






# పేదలకు సొంత ఇంటి కల నెరవేరిన" వేళ"

**నెల్లూరు, మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు ఎప్పుడు అండగా ఉంటారని నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పి. అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సీఎం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం ఆయన పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే తరుణం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాల పంపిణీ గతంలో ఎన్నడూ జరగలేదని గుర్తు చేశారు. ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో జగనన్న ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం జరిగిందన్నారు. అందుకే ఆయన పట్ల ప్రజల్లో చెక్కుచెదరని ఆదరణ ఉందని తెలిపారు. గత ప్రభుత్వం పేద ప్రజలను ఇళ్ల పేరుతో నిలువునా మోసం చేసిందని విమర్శించారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారులకు వచ్చాక పేదలకు పక్కా ఇల్లు కట్టించి, పట్టాలు కూడా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఇది చేతల ప్రభుత్వమని ఎమ్మెల్యే చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.

- విమర్శలకు భయపడను. సంక్షేమమే నా లక్ష్యంప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు



చేసిన పట్టించుకోనని ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. నాపై ఎన్ని కుట్రలో కుతంత్రాలు పన్నిన లెక్కచేయను అన్నారు. అభివృద్ధి, సంక్షేమ మే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఆయన వివరించారు. నెల్లూరు సిటీని గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ సఫియా బేగం, దేవరకొండ సుజాత, కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యుడు షేక్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక

## - గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు: పాలకీర్తి రవి

**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్** గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విశ్వ భారతి అనాధాశ్రమంలో అంద బాల బాలికల సమక్షంలో గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పాలకీర్తి రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో కూడా జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆ చిన్నారులు సైతం కోరుకునే మహా నాయకులు జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో



దేశంలో ఎక్కడా లేని విధంగా విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని అన్నారు. పై కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో సమూల మార్పులు





**-ధనవంతుల పిల్లలతో సమానంగా పేద పిల్లలకు డిజిటల్ విద్యాబోధన**

**-కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**-8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లు**

**-జిల్లాలో రెండో విడతలో రూ.64 కోట్ల విలువ చేసే19168 ట్యాబ్ లు**

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల కంటే మిన్నగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి నుండి టాబుల పంపిణీ కార్యక్రమం చేపట్టగా, నెల్లూరు జిల్లా కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి, జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ పాల్గొని 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బైజుస్ కంటెంట్ తో కూడిన ్యాబ్ లను పంపిణీ చేశారు.

అనంతరం మంత్రి గోవర్ధన్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ నాడు-నేడు కింద పాఠశాలలో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు కల్పించడం, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన, ఇంగ్లీష్ మీడియం, సబ్జెక్టు టీచర్ కాన్సెప్ట్ పథకాలు అమలు చేయడంతో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా, మిన్నగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది పాఠశాలలో సీట్లన్నీ భర్తీ అయి, అడ్మిషన్స్ క్లోజ్డ్ అనే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలు చేరుకున్నాయన్నారు. రాష్ట్రంలో పాఠశాలలో చదువుతున్న 4,34,185 మంది విద్యార్థులకు రూ. 620 కోట్ల రూపాయలతో బై జ్యూస్ ఫ్రీ లోడ్ కంటెంట్ తో కూడిన ట్యాబులు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్నదన్నారు. ఇప్పటివరకు విద్యార్థులకు ఉపాధ్యాయులకు రూ. 1305 కోట్ల వ్యయంతో 9,52,925 మందికి ట్యాబ్లు అందజేయడం జరిగిందన్నారు.మన జిల్లాలో మొదటి విడతలో 41 కోట్ల రూపాయలతో 18153 టాబ్ లు అందజేయగా, రెండో విడతలో 64 కోట్లతో19168 ట్యాబులు పంపిణీ మొదలైందని, రాబోయే వారం రోజుల్లో పిల్లలందరికీ ట్యాబ్ లు అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రెండు విడతలలో 125 కోట్లతో 37,321 ట్యాబ్ లు అందజేసే కార్యక్రమం జరుగుతుందన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పిల్లలకు ట్యాబ్ లు అందజేస్తారని మంత్రి తెలిపారు. స్థితిమంతుల పిల్లలకు దీటుగా పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యా అవకాశాలు కల్పిస్తూ గ్లోబల్ సిటిజెన్లుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అప్డేటెడ్, కాన్ఫిగరేషన్ పెంచి పిల్లలకు ట్యాబ్ లు అందజేస్తున్నదన్నారు. పిల్లల వద్ద ట్యాబులు ఉంటే అధ్యాపకుడు ప్రక్కన ఉన్నట్టేనని ఆయన పేర్కొన్నారు. ట్యాబ్ ఖరీదు రూ 17,500 కాగా, రూ 15,500 విలువ కలిగిన బైజ్యూస్ కంటెంట్ తో కలిపి రూ 33,000 విలువైన ట్యాబ్ ను అందిస్తున్నామన్నారు .పిల్లలకు డిజిటల్ విద్యా అందించాలని ట్యాబులు అందజేస్తుంటే కొంత మంది, దుష్ప్రచారం ప్రారంభించారని, అవరోధాలు సృష్టించి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని, ఇది మంచిపద్ధతి కాదని మంత్రి అన్నారు. పిల్లల విద్యకు అవసరం మేరకే టాబ్ లో కంటెంట్ ఉంటుందని పిల్లలకు అనర్థాలు కలిగించేవి వుండవని చెడిపోయే అవకాశం లేదని మంత్రి పేర్కొన్నారు.

**విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ**

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, అనేక సదుపాయాలు కల్పిస్తున్నారని, ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థి సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలన్నారు. డిజిటల్ బోధన ద్వారా విద్యా ప్రమాణాలు పెరిగి విద్యార్థులకు ఎంత ఉపయోగపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డిఇఓ గంగాభవాని, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కావలి టిడిపి టికెట్"కావ్య కే"

దగ్గర అయ్యారు. అధికారంలో ఉన్న లేకున్నా ఆయన కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇప్పటికే పేద విద్యార్థులకు సహకారాలను అందిస్తున్నారు. అనేకమంది నిరుద్యోగులకు కూడా కృష్ణారెడ్డి ఉద్యోగ అవకాశాలు కల్పించారు.

**- కాంట్రాక్టర్ గా ప్రత్యేక గుర్తింపు**

లక్ష్మీ రెడ్డి, రమణమ్మల ద్వితీయ పుత్రుడు కృష్ణారెడ్డి, మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయన బ్రాహ్మణ కాక ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించారు. ఇంటర్, డిగ్రీ, కావలి జవహర్ భారతి కళాశాలలో చదివారు. ఆ తర్వాత కావ్య డ్యూటీ లేఔట్ సంస్థను స్థాపించి వ్యాపార రంగంలోకి అడుగు పెట్టారు. 2008లో గురు రాఘవేంద్ర ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థను ప్రారంభించి అనేక ప్రాజెక్టులను చేపట్టారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పట్టిన కాళేశ్వరం మల్లన్న సాగర్ ప్రాజెక్టు, మహారాష్ట్ర రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఆంధ్రప్రదేశ్లో చింతలపూడి, జిల్లాలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను విజయవంతంగా పూర్తి చేశారు.

# మానవహారంతో అంగన్వాడీల నిరసన

## -తీవ్రమౌతున్న ఉద్యమరాపెరుగుతున్న సంఘీభావం



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరులో అంగన్వాడీ వర్కర్స్అండ్హల్ఫుర్స్యూనియన్ ఆధ్వర్యంలో సాగిస్తున్న నిరవధికసమ్మెలో భాగంగా గురువారం వారంతా నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై నెల్లూరుపాళెం కూడలిలో మానవహారంగా ఏర్పడి వినూత్నంగా నిరసన తెలిపారు. యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ ఆధ్వర్యంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు, కార్యకర్తలు, సంఘీభావంగా ఉన్న సిపిఎం, సిఐటియు,తదితర సంఘాల నాయకులు మానవహారం నిర్వహించారు. కాగా వారు 10రోజులుగా నిరవధికంగా సమ్మె చేస్తుండగా ప్రభుత్వం ప్రత్యామ్నాయం అంటూ సచివాలయాల ఉద్యోగులను నియమించగా వారు ఆయా కేంద్రాలను తెరిచి అక్కడే కూర్చున్నారుతప్ప ఎలాంటి సేవలందించకుండా నామమాత్రం నిర్వహించారు. ఆత్మకూరులో మంగళవారం అంగన్వాడీ కేంద్రాల తాళాలను గునపాల ప్రయోగంతో విఆర్వోలు, సచివాలయాల సిబ్బంది, వాలెంటీర్లద్వారా పగులగొట్టించి కేంద్రాల నిర్వహణకు శ్రీకారం చుట్టిన విషయం, పలుచోట్ల అక్కడి జనాలు అడ్డుకోసాగడం, అంగన్వాడీ కార్యకర్తలు తమ కేంద్రాల తాళాలను పగులగొట్టారంటూ పోలీసులకు ఫిర్యాదులు చేయడం తెల్సిందే. సిఐటియు అనుబంధ అంగన్వాడీ వర్కర్స్అండ్హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల12వతేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగారు. అందులోబాగంగా ఆత్మకూరులో కూడా అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారానికి 10వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ప్రతిరోజూ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట బైఠాయించడం, మోకాళ్ళపై నిలబడడం, నల్లచీరలు ధరించడం, భారీ ప్రదర్శన నిర్వహించడం, ఆర్డీవో కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించడం, వంటావార్పు భిక్షాటననిర్వహించడం తదితర వినూత్న నిరసనలు తెలుపగా గురువారం మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. వారి సమ్మెకు తెలుగుదేశం, సిపిఎం, జనసేన, కాంగ్రెస్ పార్టీలు, వివిధ ఉద్యోగు,ఉపాధ్యాయ,ప్రజాసంఘాలు మద్దతిస్తుండగా గురువారం బిజెపి నేతలు కూడా మద్ధతిచ్చారు. అంగన్వాడీల పట్ల ముఖ్యమంత్రి మొండిగా వ్యవహరిస్తుండగా అంగన్వాడీలు కూడా పట్టుదలగా నిరవధిక సమ్మెను కొనసాగిస్తూ వివిద రకాల నిరసనలతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తుండగా వారికి మద్ధతిచ్చేవారు కూడా రోజురోజుకూ పెరుగుతోంది. ఈనాలుగున్నరేళ్ళుగా పలు ఆందోళనలు చేసినా తమ సమస్యలను పట్టించుకోనందున అనివార్యమై నిరవధికసమ్మెకు దిగామని, కానీ ముఖ్యమంత్రి మొండిగా వ్యవహరిస్తుండగా తాము సమ్మెను కొనసాగిస్తూ 10రోజులుగా విధులకు హాజరుకావడం లేదని అంగన్వాడీవర్కర్స్అండ్హెల్పర్స్యూనియన్ ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ పేర్కొన్నారు.అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తల ర్యాలీ మానవహారం



## నినాదాలతో హెూరెత్తిన బంగ్లా సెంటర్ స్తంభించిన ట్రాఫిక్

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు గురువారం తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెలో భాగంగా కార్యాలయం నుండి బంగ్లా సెంటర్ వరకు భారీ ర్యాలీ మానవహారం ఏర్పాటు చేశారు ప్రభుత్వమునకు వ్యతిరేకంగా చేసిన నినాదాలతో బంగ్లా సెంటర్ హెూరెత్తింది దీంతో ట్రాఫిక్కు స్తంభించిపోయింది ఈ సందర్భంగా యూనియన్ నాయకులు భయపరెడ్డి శారద సీతాదేవి శ్రీదేవి దీక్ష పుష్ప భాగ్యలక్ష్మి లు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాన్ని మరిన్ని పైగా అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు ఈనెల 12వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోగా బెదిరింపు ధోరణికి పాల్పడుతుందని తెలిపారు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రక్క రాష్ట్రం కంటే అదనంగా వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారని నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని గాలికి వదిలేసారు అన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని మినీ కేంద్రాలలో ప్రధాన కేంద్రాలుగా మార్చాలని కనీస వేతనం 26 వేలకు పెంచాలని అంగన్వాడీ కార్యకర్తలు అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధన రూపొందించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ను ఐదు శాతం పెంచాలని ప్రమోషన్ లో 50 సంవత్సరాలకు పెంచాలని తెలిపారు సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు వైయస్సార్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు పెంచాలని గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని 2017 సంవత్సరం నుండి రావలసిన టి ఏ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని ప్రీస్కూల్ను బలోపేతం చేయాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని నిలిచిపోయిన సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో కొనసాగుతున్న ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు యూటీఎఫ్ తమ మద్దతు ను తెలిపింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సిఐటియు భాస్కర్ రెడ్డి జి కామాక్షయ్య జి చెంచల బాబు యాదవ్ తదితరులు ఉన్నారు

## ఊటుకూరులో పశువిజ్ఞాన బడి కార్యక్రమం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం చాకలకొండ పశు వైద్యకేంద్రం పరిధిలోని ఊటుకూరు రైతు బరోసాకేంద్రం నందు డా. కొమ్మి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పశు పోషకులకు పశువిజ్ఞానబడి కార్యక్రమాన్నినిర్వహించారు ఈ కార్యక్రమంనంధు పశు కిసాన్ క్రెడిట్ కార్డ్స్,1962 అంబులెన్స్ సేవలు, జీవాలకూ పారుడు రోగ నివారణకు టీకాలు గురించి, రైతు బరోసా కేంద్రం ద్వారా ఇచ్చే ఆరోగ్యసంరక్షణ కార్డులు పంపిణీ గురించీ వివరించటం జరిగింది. అలాగె మంధులను ఉచితముగా రైతులకు అందజేశారుఈ కార్యక్రమంలో ఊటుకురు ఆర్.బి.కె పశు సహాయకులు మహేశ్ మరియు పాడి రైతులు పాల్గొన్నారు .

## చింతవరం పాఠశాలలో ట్యాబుల పంపిణీ



**చిల్లకూరు మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం,చింతవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్ లను అందజేశారు.విద్యార్థులలో సృజనాత్మకతను మరియు టెక్నాలజీని పెంపొందించుటకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంను చింతవరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కమిటీ చైర్మన్ రామచంద్రయ్య, గ్రామ వార్డు సభ్యుడు శెనగపల్లి సుందర రాజా ల చేతుల మీదగా దిగ్విజయంగా నిర్వహించారు. విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేయడంతో విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శివ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎగువ చావాలిలో జిల్లా అధికారి పర్యటన



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని ఎగువ చావాలి గ్రామంలోని పంట పొలాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. ప్రసాద్ రావు పర్యటించారు.ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ 2023-2024 వ సంవత్సరం రబీ సీసన్ లో వరి సాగు చేస్తున్న రైతులు తమ పొలాలను పంటనమోదు చేసుకోవాలని వారు తెలిపారు.ఎరువులు కొరత లేదని రైతులు వి ఏ ఏ ద్వారా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.పంట నమోదు చేసుకోవడం వల్ల కోత దశలో పంట నష్టం జరిగితే నష్ట పరిహారం, సున్నా వడ్డీ పంట రుణాలు , ధాన్యం కొనుగోలు జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ధనంజయ రెడ్డి,మండల వ్యవసాయ శాఖ అధికారి గొడువర్తి ప్రవీణా,వి.ఏ.ఏ లు మణి చందు పాల్గొన్నారు.

# సాధికారత యాత్రను జయప్రదం చేయండి.



**కొడవలూరు మేజర్ న్యూస్.** ఈనెల 26వ తేదీన కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలో జరిగే సాధికారిక సభను జయప్రదం చేయాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కోరారు ఈ మేరకు నార్త్ రాజుపాలెంలోని వీరి చలపతి అతిథి గృహం నందు గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన నార్త్ రాజుపాలెంలో జరిగే సాధికారత సభకు ఎంపీలు విజయసాయిరెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేద మస్తాన్ రావు అలాగే సినీ నటుడు ఆలీ పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు ఎస్సీ, ఎస్టీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వారంతా హాజరుకావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరీ చలపతిరావు కోవూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యువజన విభాగ అధ్యక్షుడు నల్లపరెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# శివ సానిధ్యంలో భజన కళాకారులు చే కళల ప్రదర్శన.

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** తిరుపతి అన్నమయ్య జానపద కళాక్షేత్ర పీఠాధిపతులు విజయ్ శంకర్ స్వామి వారి ఆధ్వర్యంలో గురువార దక్షిణకాశిగా ప్రసిద్ధిగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్య శివనామ సంకీర్తనలు జరపాలని, నటరాజస్వామి సన్నిధిలో కళావైవిధ్యం సమర్పించే అవకాశం పల్లెకళాకారులకు కల్పించాలని తిరుపతి అన్నమయ్య జానపద కళాక్షేత్రం పీఠాధిపతులు శ్రీ విజయశంకరస్వామి ఆశీస్సులతో సంకల్పించి, జానపద వృత్తి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో కళాకారులందరికీ ఆహ్వానం పలికారు. చుట్టుపక్కల గ్రామాల నుండి వేల సంఖ్యలో భక్తజన కోటి సందోహంతో కాళహస్తి దద్దరిల్లేలా ప్రదర్శనలు నిర్వహించబడతాయి అని శ్రీ విజయ్ శంకర స్వామి వారు తెలియజేశారు. 2024 సంవత్సరం జనవరి 4వ తేదీన గురువారం ఉదయం 10గం౹౹ఎలకు కాళహస్తీశ్వరాలయం వద్దకు, వీధి నాటకం, వీధి భాగవతం, హరికథ, బుర్రకథ, కోలాటం, జడ కోలాటం, చెక్క భజన, పిల్లనగ్రోవులు, శివకోటి బృందాలు, భజన బృందాలు, కావడిమేళం, కీలుగుఱ్ఱాలు, గెరిగ డ్యాన్స్, భరతనాట్యం, కూచిపూడినాట్యం.. పంబ మేళాలు, విచిత్ర వేషాలు, దప్పు నృత్యాలు, బ్యాందుమేళాలు, దుబ్బాంకులు, గిరిజన నృత్యాలు, శంఖనాదం, కొమ్ముబూరల కళా బృందాలన్నీ చేరుకుని మన కళలను



పరమశివుని పాదాలచెంత ప్రదర్శించి దేవస్థాన పాలకమండలికి విన్నపాలు సమర్పించనున్నాము.ఈ కార్యక్రమంలో ఎస్ నాగరాజు స్వామి సత్యసాయి జిల్లా,ఉమ్మడి నెల్లూరు జిల్లా ధర్మ ప్రచార పరిషత్ పాలకమండలి సభ్యులు జె సుధాకర్, గురుస్వామి దర్శికుంట రాదయ్య,దగ్గోలు సురేంద్రబాబు ,సిహెచ్ గురు స్వామి రమణయ్య, గార సరస్వతి ,గుర్రం బుజ్జమ్మ ,కట్టిన జై భారతి ,కర్ర చెంగమ్మ ,టీవీ పండరి భజన గురు స్వామి కృష్ణదాస్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు.

**విడవలూరు మేజర్ న్యూస్.**రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రమైన విడవలూరులో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్థానికులకు



పంచిపెట్టారు వచ్చే ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తుమ్మల లక్ష్మయ్య మండల వైసీపీ కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి పాశం శ్రీహరి రెడ్డి తిరుపతి సర్పంచి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## 02. అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరం

### కేంద్రాల తాళాలుపగులగొట్టడం సిగ్గుచేటు

### -బిజెపి నేతలు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం రాష్ట్రంలో అంగన్‌వాడీకేంద్రాల్లో పనిచేసే 5లక్షల మంది అక్కచెల్లెళ్ళను నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరమని, వారి కోర్కెలను ఆమోదించకుండా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయ ఉద్యోగులచే నిర్వహించబూనడం సిగ్గుచేటు అని బిజెపి నాయకులు విమర్శించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతమంగళవారం నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె గురువారానికి 10వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీలకు సంఘీభావంగా బిజెపి రాష్ట్ర నాయకుడు, వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు కోరారు. అంగన్‌వాడీలు సమాజంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు విశేషసేవలందిస్తుండగా వారికి కనీసవేతనాలు చెల్లించకపోవడం విచారకరమని, వారు కోరుతున్నవి గొంతెమ్మకోర్కెలు కాదని, న్యాయమైన వారి కోర్కెలు ఆమోదించాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టించి విఆర్వోలు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బందితో కేంద్రాలను నిర్వహించడం అత్యంత దారుణంగా ఉందని, వారు రానున్నకాలంలో ముఖ్యమంత్రికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అంగన్‌వాడీల ఉద్యమానికి తాము సంపూర్ణంగా మద్ధతిస్తామని బిజెపి నేతలు ప్రకటించారు. న్యాయమైన తమ కోర్కెల సాధనకు శాంతియుతంగా తమ హక్కుగా వారు ఉద్యమం నిర్వహిస్తుంటే అణగదొక్కేయత్నం, ప్రత్యామ్న్యాయత్నం చేయడం దుర్మార్గమని, ఇప్పటికైనా వారి న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని, వారు ఉద్యమం సాగించినంతకాలం తాను మద్ధతిస్తామని కుడుముల సుధాకర్‌రెడ్డి, కంది మల్లికార్జునరెడ్డిలు పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ ప్రసంగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెచేస్తుండగా ప్రభుత్వం ఏమాత్రం కనికరించకపోవడం, ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండల బిజెపి అధ్యక్షుడు వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా కిసాన్‌మోర్చా కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, బిజెపి నాయకులు సుమంత్‌రెడ్డి, మస్తాన్, రామసుబ్బయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో కోలాహలంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు











## -రక్తదానశిబిరం ఏర్పాటు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా, కోలాహలంగా నిర్వహించారు. ఈసందర్భంగా రక్తదానశిబిరం, కేక్‌కటింగ్, విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ, అనారోగ్యబాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత జగన్‌జన్మదినోత్సవ భారీకేక్‌ను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. జగన్మోహన్‌రెడ్డికి వారంతా జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అశేషప్రజాదరణతో గద్దెనెక్కిన జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినమేరకు నవరత్నాల కార్యక్రమం ప్రకారం అన్నివర్గాలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేస్తున్నారని, నాడు హామీ ఇవ్వనివి కూడా అనేక సంక్షేమ పధకాలు రూపొందించి అమలు చేస్తున్నారని, అనేక నూతన వ్యవస్థలు రూపొందించి పాలనను ప్రజలకు చేరువచేశారని పేర్కొన్నారు. అన్నివర్గాలు, అన్నిప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలు ఆయా సంక్షేమఫలాలు పొందుతూ ఆనందంగా ఉన్నారని, జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, సచివాలయ, వాలెంటరీ తదితర వ్యవస్థలను ఇతర రాష్ట్రాల్లోనే కాకుండా విదేశాల్లో సైతం కొనియాడుతూ ప్రశంశిస్తున్నారని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. తమ నాయకుడు, ప్రియతమ ప్రజానేత జగన్మోహన్‌రెడ్డి నూరేళ్లపాటు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజాపాలన కొనసాగించాలని, సుఖసంతోషాలతో శత జన్మదినోత్సవాలను జరుపుకోవాలని వారంతా ఆకాంక్షించారు. మళ్ళీ రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, ప్రజలకు మరింతగా ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్, మండలాధ్యక్షుడు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, స్థానిక మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడు, ఎంయివో నజీర్‌బాషా, నియోజకవర్గంలోని వైసిపి ప్రజాప్రతినిధులు, స్థానిక కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివకోటారెడ్డి, కోడూరు కౌసల్యమ్మ, కొప్పోలు రమాదేవి, సయ్యద్ నౌషాద్‌బేగమ్, పొడమేకల పెంచలయ్యయాదవ్, షేక్ మహబూబ్‌బాషా, టి.తిరుపతమ్మ,చెరుకూరు కామాక్షయ్యనాయుడు, వైసిపి నాయకులు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, నందవరం ప్రతాప్, ప్రసాద్, సయ్యద్ జమీర్‌బాషా, రహీమ్, కలామ్, సురేష్‌యాదవ్, గడ్డం శ్రీనివాసులురెడ్డి, రెడ్‌క్రాస్‌సొసైటి చైర్మెన్ మొహ్మద్ సాధిక్‌హుస్సేన్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతపాఠశాలలో రెండవరోజు సైన్స్‌ఫేర్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయిని సి.హెచ్.అనంతలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి సైన్స్‌ఫేర్ నిర్వహించగా రెండవరోజైన గురువారం మండలస్థాయి సైన్స్‌ఫేర్‌ను ఎంయివో నజీర్‌బాషా, ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మిలు ప్రారంభించారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలమేరకు ఈకార్యక్రమం నిర్వహించగా గురువారం అతిధిగా ఈ పాఠశాల పేరెంట్స్‌కమిటి చైర్మెన్, మండల జెవివి అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున పాల్గొన్నారు. విద్యార్థులు తమ మేధాసంపత్తితో ఉపాధ్యాయుల సూచనలతో 22 పాఠశాలలకు చెందిన విద్యార్థులు 30 ప్రయోగాల నమూనాలను రూపొందించి ప్రదర్శించగా వారిలో ప్రతిభ చూపిన వారిని ఎంపికచేశారు. గ్రూప్‌పరంగా ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు చెందిన ఓ.సాయిధనుష్, సి.హెచ్.శ్రీనివాసులు, వ్యక్తిగతంగా మురుగుళ్ళ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన పిఅలేఖ్యదీపిక అనే విద్యార్థులను, ఉపాధ్యాయహోదాలో స్తానిక ఏపి గురుకుల పాఠశాలకు చెందిన ఎస్.సంతోష్‌సుమను ఎంపికచేశారు. భవిష్యత్తులో శాస్త్రవేత్తలు కావాలని వారు ఆకాంక్షించారు. ఈఈ ఎగ్జిబిషన్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక ప్రధానకార్యదర్శి మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి హెచ్.హరికృష్ణ, కృష్ణారెడ్డి, సాధిక్‌హుస్సేన్, ఏటూరి అనంత్, ఆనంద్, సయ్యద్ ఇలాహి, పఠాన్ ఖదీర్, శివకుమార్, గంగాధరం,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దోర్నాదుల సురేష్‌బాబు బహుమతీప్రధానం గావించారు.

## సీఎం జగన్ జన్మదిన వేడుకలలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి .







**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేట పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగావైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం భారీ కేక్ కట్ చేసి పచ్చిపెట్టారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. వైసిపి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి పార్టీ విజయం కోసం పనిచేయాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ గోపీనాథ్,న్యాయవాదులు వెందోటి పార్థసారథి రెడ్డి,పసల చంగయ్య, వైసిపి నాయకులు జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి కట్టా. జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం నాయుడుపేట మండలం మేనకూరు సచివాలయంలో జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి రెడ్డి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజాసేవ చేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి పాలన దశాబ్దాలు కొనసాగాలని కోరారు. అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్ సురేష్,సచివాలయ సిబ్బంది,కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజర్ షేక్ రఫీ, అకౌంటెంట్ నరేంద్ర,సివిల్ ఇంజనీరు పసల పందామయ్య,పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేటలో ఘనంగా సీఎం జగనన్న జన్మదిన వేడుకలు









**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** లిసూళ్లూరుపేటలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి . విగ్రహానికి పూలమాలలు వేసి.... ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని గాంధీ బొమ్మ ముందు జననేత రాష్ట్ర ముఖ్యమంత్రి నవరత్నాల నిర్మాత వైయస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదినం సందర్భంగా సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ,జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి . పాల్గొని ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి . విగ్రహానికి పూలమాల వేసి,అనంతరం కేక్ కట్ చేసి,అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మద్దాల సోమశేఖర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరు పద్మా మిల్టన్,చిన్ని సత్యనారాయణ, ఎక్స్ డీసీఎంఎస్ డైరెక్టర్ జెట్టి వేణు యాదవ్, కౌన్సిలర్లు మీజూరు రామకృష్ణా రెడ్డి, కొండూరు జనార్ధన్, చెన్నారెడ్డి సౌజన్య, విజయలక్ష్మి,ఉమ్మటి రమ్య, లక్ష్మీదేవి సుశీల,మహేష్, మునస్వామి, వాయులూరు అశ్విని,మునీంద్ర, కదూరు లక్ష్మమ్మ, షేక్. జబీన, కో ఆప్షన్ సభ్యులు బాబురావు,అలవల సురేష్, శివాలయం చైర్మన్ సామిరెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు తుపాకుల ప్రసాద్, మల్లి శ్రీనివాసులు, పర్వత రెడ్డి ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మునీష్ రెడ్డి,అల్లూరు రమేష్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, బద్దిపూడి మోహన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పిండి పాలెం సర్పంచ్ సుకుమార్, మన్నేముత్తిరి సర్పంచ్ చిన్న రాజా, ఆభాక సర్పంచ్ రంజిత్, కోటపోలురు సర్పంచ్ గోవర్ధన్, గోపాలరెడ్డి పాలెం సర్పంచ్ ప్రసాద్,దామనెలూరు సర్పంచ్ వెంకటయ్య, మంగళంపాడు వైస్ ఎంపీపీ వడెం సుధాకర్,పాల మురళి,రమేష్ రెడ్డి,మీరా రెడ్డి, కట్ట మురళి,రోజా రత్నం, రాఘవ, శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానం బోర్డు మెంబర్ వంక దినేష్ యాదవ్, కర్లపూడి సురేష్, చిలక యుగంధర్, చింతగింజలు వెంకటేశ్వర్లు, గోవిందు కృష్ణ యాదవ్,హుస్సేన్,అఖిల్,రాకేష్ యాదవ్,సురేంద్ర,అరవింద్,శ్రావణ,బాలాజీ వైఎస్సార్సీపీ కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ వద్ద తనిఖీ నిర్వహించిన డిపో మేనేజర్ మల్లికార్జున్.



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** తిరుపతి జిల్లా నాయుడుపేట బస్టాండ్ లో ఇటీవల వచ్చిన భారీ వర్షాలతో బస్టాండ్ జలమయం అవ్వడంతో ఆర్టీసీ యాజమాన్య పై పలు విమర్శలు రావడం జరిగింది. దీనికి స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం గురువారం సూళ్లూరుపేట డిపో మేనేజర్ మల్లికార్జున్ తనిఖీ చేసి డ్రైనేజీ వ్యవస్థని స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసులతో చర్చించి తక్షణమే పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా బస్టాండ్ ఆవరణం లోకి ప్రైవేట్ వెహికల్స్ రావటం ప్రయాణికులు ఆర్టీసీ బస్సులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పలువురు డిపో మేనేజర్ మల్లికార్జున్ దృష్టికి తీసుకురాగా దీనికి స్పందించిన డిపో మేనేజర్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆర్టీసీ అధికారులతో కలిసి కంప్లైంట్ ఇవ్వటం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ సంబంధించి ఎటువంటి సమస్యలున్నా సరే తమ దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎన్ యు ఏ డిపో ప్రెసిడెంట్ టెక్కలి పోలయ్య ,ఎన్ ఎన్ యు ఏ డిపో చైర్మన్ ఎం భాస్కర్, ఎంప్లాయిస్ యూనియన్ పాల్గొన్నారు.

# ఉత్సాహంగా జన నేత జన్మదిన వేడుకలు.




**నాయుడుపేట (మేజర్ న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, జన నేత, నవరత్నాల నిర్మాత వై.యస్.జగన్ మోహన్ రెడ్డి 51 పుట్టిన రోజు వేడుకలు నాయుడు పేటలో గురువారం నాడు సూళ్లురుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు. నాయుడుపేట పాత బస్టాండ్ లోని వైయస్ రాజేఖరరెడ్డి విగ్రహం వద్ద నిర్వహించిన జగనన్న జన్మదిన వేడుకలలో ముందుగా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూమాలలతో ఘనంగా నివళులర్పించారు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన కేకు ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిలివేటి సంజీవయ్య ప్రసంగిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న మన ప్రియతమ నేత, నవరత్నాల నిర్మాత జగన్ మోహన్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అదే విధంగా రాబోవు ఎన్నికలలో 175 స్థానాలలో విజయం ఢంకా మోగించి మళ్లీ ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన యన్.డి.సి.డి.బి. చైర్మన్ కామిరెడ్డి సత్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాబోవు 30 సంవత్సరముల వరకు మన జగనన్న ముఖ్యమంత్రి గా వుంటారని, ప్రతిపక్ష పార్టీల కల్లి బొల్లి మాటలు నమ్మకుండా అందరూ కలిసి కట్టుగా పనిచేసి జగనన్నను గెలిపించు కావాలని కోరారు. నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో జగనన్నే ముఖ్య మంత్రి, సంజీవన్నే శాసన సభ్యునిగా ఎన్నిక అవుతారని ఆకాంక్షించారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టీచర్స్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టీచర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు కెవి నారాయణరాజు, ప్రధాన కార్యదర్శి మునీర్ జాన్, ఉపాధ్యక్షులు కే. వాసులు మాట్లాడుతూ విద్యారంగంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక విప్లమాత్మ అయిన మార్పులు తీసుకొని వచ్చారన్నారు 8వ తరగతి నుంచి విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేసి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారన్నారు. పేద విద్యార్థులు అత్యున్నత విద్య అందించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కోరుకుంటున్నాను. పేదల పక్షపాతిగా నిరంతరం సేవలందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికల్లో కూడా మరోసారి విజయభేరి మోగించి ముఖ్యమంత్రి అవ్వాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టీచర్స్ అసోసియేషన్ తన వంతుగా నిరంతరం కృషి చేస్తోందన్నారు. మేధావులు, ఉద్యోగులు ఆలోచించి పేదల కోసం శ్రమిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు . కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా రఘురామిరెడ్డి, యానాదిరెడ్డి శివశంకర్ రెడ్డి, సురేష్, పోతయ్య పలువురు పాల్గొన్నారు

# పేద ప్రజల ఆశాజ్యోతి సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**గూడూరు రూరల్ .(మేజర్ న్యూస్).**బడుగు బలహీన వర్గాల, పేద ప్రజల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు పేర్కొన్నారు.. గూడూరు రెండో పట్టణ పరిధిలోని 19వ సచివాలయ కన్వీనర్ వినేష్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వరప్రసాదరావు పాల్గొన్నారు. సచివాలయ సిబ్బందికి, వార్డు కన్వీనర్. 100 బకెట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ముందుగా ముఖ్యమంత్రి జన్మదిన కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అంబేద్కర్ జగన్ సేవా సమితి ఆధ్వర్యంలోగురువారం గూడూరు లో జగనన్న సేవా సమితి ఆధ్వర్యంలో జగన్ సేవ సమితి ఫౌండర్ ఊటుకూరు మహేంద్ర రెడ్డి, జడ్పిటిసి సభ్యులు ఊటుకూరు యామిని ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు.అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. వివిధ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారుగూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య కొండూరు సునీల్ రెడ్డి, జడ్పీటీసీ మన్నెం శీనయ్య ఆధ్వర్యంలో దాదాపు 500వందల మంది యువత ర్యాలీగా బయలుదేరి ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు. కార్యక్రమంలో దయాకర్ యాదవ్, ప్రభాకర్ రాజు, శ్రీకాంత్ లు కేకు,బిరియాని ని ఆసుపత్రి కి వచ్చిన పేషెంట్ లకు, కార్యక్రమం కి విచ్చేసిన యువత కు పంచిపెట్టారు.అన్నదానం కార్యక్రమం కి వచ్చి భోజనం చేసిన వాళ్ళు ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, నిండునూరేళ్ళు సిరిసంపదలు ఆయురారోగ్యాలతో,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా మరో 30సంవత్సరాలు ఆయనే ఉండాలని ఆశీస్సులు ఇచ్చారు.గూడూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జగన్ మోహన్ రెడ్డి కి ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ప్రజల కష్టాలు చూసిన మనిషి, నేను ఉన్నాను నేను విన్నాను అని ప్రజలకు ఇచ్చిన హామీ లను మాత్రమే కాకుండా ఇవ్వని హామీ లను



కూడానెరవేరుస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిండు నూరేళ్ళు జీవించాలని తెలియజేసారు. ఎమ్మెల్సీ మురళీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు లాప్టాప్ లు బహుకరించడం గొప్ప విషయం అన్నారు. ప్రతీ పుట్టినరోజు సందర్భంగా ఏదో ఒక గొప్ప కార్యక్రమం చేయడం ఇటువంటి ముఖ్యమంత్రి కే దక్కుతుంది అన్నారు. అటువంటి మంచి మనసున్న మారాజు జగన్ మోహన్ రెడ్డి నే మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా చేసుకున్నప్పుడే రాష్ట్రం అన్ని విధాలుగా బాగుంటుంది అని, అభివృద్ధి చెందుతుంది అన్నారు.మనుబోలు సతీష్ రెడ్డి, కొండూరు సునీల్ రెడ్డి, చిల్లకూరు జడ్పీటీసీ మన్నెం శీనయ్య, గూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య. మోహన్ రెడ్డి వాకాడు, చిట్టమూరు జడ్పీటీసీ లు రామకృష్ణ, వెంకటయ్య,
గూడూరు నియోజకవర్గం నాయకులుబల్లి వెంకటేశ్వర్లు, రమేష్ యాదవ్,చంద్రా రెడ్డి,సూళ్లూరుకృష్ణ,అనుదీప్, మల్లి శ్రీనివాసులు, సునీల్, ఎంపీటీసి లు, సర్పంచ్ లు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు అమాయకులు కాదు ప్రతిసారి మీరు చెప్పింది వినడానికి

**నెల్లూరు మేజర్ న్యూస్** ప్రజలు అంతా గమనిస్తున్నారు మీరు తప్పిన మాటల్ని చేతకాని మీ పరిపాలన విధానాన్ని నెల్లూరులో దశాబ్ద కాలంగా ఒకే ప్రభుత్వం చినుకు పడిందంటే అయ్యప్ప గుడి సెంటర్ వరకు అనేక గోతులు ఇప్పటికే రిపేరు కు నోచుకోలేక ప్రజలు వద్ద ఇబ్బందులు పడుతున్నారు ఒక అరగంట వాన పడితే నెల్లూరు బిట్ వన్ నుంచి బిట్ 2 కు వెళ్లలేని పరిస్థితి ఒక్క ఫ్లైఓవర్ కూడా నుంచి బిట్టుకు నిర్మాణం చేతకాని ఈ ప్రభుత్వం మాటలతోనే ఊరుకుండిపోయింది చదువుకున్న యువతకు జాబ్ కేలండర్ రిలీజ్ చేయకపోయినా అయ్యగారే నెంబర్ వన్ సిపిఎస్ రద్దు చేయకపోయినా జీతాలు సమయానికి ఇవ్వలేకపోయినా అయ్యగారే నెంబర్ వన్ వృద్దుల పదవీ విరమణ పెన్షన్ లో సైతం కోతలు విధిస్తున్నా అయ్యగారే నెంబర్ వన్ తుఫాను బాధిత అన్నదాతలకు నష్టపరిహారం అందించలేక పోయారు అయినా అయ్యగారే నెంబర్ వన్ అలాగే వరద బాధితులకు తక్షణ తుఫాను బాధితులకు తక్షణ సహాయం కింద అందించాల్సిన పరిహారం లేదు అయినా కానీ అయ్యగారే నంబర్ వన్ అనే విధంగా జనసేన జగనన్న భక్తులు ప్రచారం చేస్తున్నారు నిజంగా అయ్యగారే నంబర్ వన్ అనిపిస్తుంది అక్రమంగా సహజ వనరులు దోపిడీకి గురి అవుతున్నాయి సైదాపురంలో అయితే ఏమి ఇసుక అక్రమ తవ్వక రవాణాల్లో అయితే గాని అధికారులు చూస్తుండి పోతున్నారు మా నాయకులు అడ్డాలు అనుమతులు లేకుండా ఎలా ఇస్తారు అని ప్రశ్నించిన అధికారులు ఈ రోజు అనుమతులు లేకుండా వివాదాస్పదమైన ఫ్లెక్సీలు వేస్తుంటే ఎందుకు చూస్తుండి పోయారు ఉన్నత చదువులు చదువుకొని వచ్చిన ఉద్యోకు మంచి భవిష్యత్తు ఉంది నాయకుల



మాటలు విని వారు చెప్పినట్లు చేస్తే రేపు ఉదయం మీరు దానికి భాద్యులు అవుతారు అక్రమ సహజ వనరులు దోపిడీ జరుగుతుందంటూ నిరసనలు వ్యక్తం చేస్తుంటే హిజ్రాల దాడి తో దాడి చేయించటం ఎంతవరకు సబబు ప్రజలందరూ కూడా గమనిస్తూనే ఉన్నారు సుపరిపాలన అందాలనా ప్రజలకు న్యాయం జరగాలన్న రేపటి తరం బాగుపడాలన్న రాష్ట్ర అభివృద్ధి సాధించాలన్న అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కోరినట్టుగా ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు జనసేన తెలుగుదేశం ప్రభుత్వానికి మద్దతు పలకాల్సిందిగా అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన సీనియర్ నాయకులు,చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏటూరి రవికుమార్,జనసేన జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి,కాకు మురళీ రెడ్డి,వీర మహిళలు నాగరత్నం రేణుక నగర కార్యదర్శి హైమావతి కృష్ణవేణి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# వాకాడు లో నేడు జగనన్నకు చెబుదాం కార్యక్రమం

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణంలోశుక్రవారం ఉదయం పది గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో తోట గోపీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి,వివిధ శాఖల అధికారులు తో పాటు, ముఖ్య అతిథులుగా ఎంపీ,ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ ల తో పాటు, ఎంపీపీ,జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతారని ఎంపీడీవో తెలిపారు.

24వ డివిజన్ సచివాలయం-4లో వై ఏపీ నీడ్స్ జగన్

# ఎంపీ ఆదాల ఆదేశాలతో కార్యక్రమం నిర్వహణ

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్...** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 24వ డివిజన్లోని కనపర్తిపాడు గ్రామంలోని 24/3 సచివాలయం పరిధిలోనిలో వై ఏపీ నీడ్స్ జగన్కార్యక్రమాన్ని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సూచనల మేరకు గురువారం 24వ డివిజన్ వైస్సార్సీపీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను నవరత్నాలు ద్వారా సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలు చేయడం జరిగిందని డివిజన్ వైస్సార్సీపీ ముఖ్య నాయకులు కార్యక్రమానికి హాజరైన ప్రజలకు తెలియజేశారు.

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాల వివరాలను తెలిపే జాబితా పట్టికను ఆవిష్కరించి పార్టీ జెండాను వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు కలిసి ఎగురవేశారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు స్థానిక ప్రజల వద్దకు వెళ్లి ఆంధ్రప్రదేశ్ కు జగనే ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలి అనే అంశం పైన సుదీర్ఘంగా వివరించారు. 2024 ఎన్నికల్లో ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ వైస్సార్సీపీ ముఖ్య నాయకులు నీళ్ల సునీల్ యాదవ్, ఉడతా మురళి యాదవ్, ఇసనాక సురేందర్ రెడ్డి, క్లస్టర్-2 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, అరవ గోపి, చిట్టమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కత్తి వినోద్, బాషా, కాటూరు జనార్దన్ రెడ్డి, భారతమ్మ, మైథిలి వార్డు సచివాలయం సిబ్బంది, వాలంటరీలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాకాడు లో వై యస్ జగన్ పుట్టినరోజు వేడుకలు



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు లోని వ్యవసాయ మార్కెట్ కార్యలయం వద్ద గురువారం సి యం వై యస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వై కా పా నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కొన్నారు.ఈ కార్యక్రమం లో వై కా పా నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి,సన్నారెడ్డి చంద్రభూషణ రెడ్డి, దువ్వూరు భాస్కర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రౌతు రామకృష్ణ,వాకాడు ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, ముట్టెంబాక గ్రామ సర్పంచ్ అనిల్ రెడ్డి, కల్లూరు గ్రామ సర్పంచ్ దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, వాకాటి రవి, పోలయ్య,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ధర్నాకు సంఘీభావం తెలిపిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



## అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి...

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్..** జీతాల పెంపు కోసం, పెన్షన్ పెంపుదల కోసం 11 రోజులుగా అంగన్వాడి హెల్పర్లు మరియు వర్కర్లు చేస్తున్నటువంటి నిరవధిక నిరసన దీక్షకు మద్దతుగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సంఘీభావం తెలిపారు నెల్లూరు ఐసిడిసి కార్యాలయంలో గురువారం నిరసన చేస్తున్నటువంటి అంగన్వాడీలతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడి కార్మికుల పైన అపారమైన ప్రేమ వలకపోసి అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని అణిచివేస్తున్నారని ఎద్దేవా చేశారు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అంగన్వాడీలకు పెంచిన జీతాలు ఏమాత్రం సరిపోవని నేను అధికారంలోకి వచ్చిన తర్వాత పురుగు రాష్ట్రమైన తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానని చెప్పిన జగన్ అధికారంలోకి రాగానే అంగన్వాడీలను అణచివేశారని దశమెత్తాడు గతంలో అంగన్వాడీ కార్యకర్తలకు జీతం 4500 ఉండగా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు ఏకంగా రూ. 10,500 పెంచారు అంటే ఒక్కసారి 6000 పెంచగా జగన్ మాత్రం ప్రస్తుతం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచాడని తెలిపారు అదేవిధంగా మినీ అంగన్వాడి కార్యకర్తలకు, అంగన్వాడి హెల్పర్లకు జీతం ను చంద్రబాబు నాయుడు రూ. 2950 నుండి రూ. 6000 అంటే రూ. 3050 పెంచితే జగన్ కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచారు. అంగన్వాడీలు గొంతెమ్మ కోరికలు కోరటం లేదు గతంలో జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాత్రమే కోరుతున్నారు వారి న్యాయమైన కోరికలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నానని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు కార్మికుల కనీస వేతనం26,000 ఉండాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా అంగన్వాడీల జీతాలు పెంచాలని అదేవిధంగా వారి న్యాయమైన డిమాండ్ల నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ అంగన్వాడీలకు సంపూర్ణ మద్దతు ఇచ్చి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తున్నామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సీతారామ పురం లో గణంగా జగనన్న జన్మదిన వేడుకలు



**సీతారామపురం మేజర్ న్యూస్** మండల కేంద్రమైన సీతారామపురం బస్టాండ్ సెంటర్లోని వైయస్ విగ్రహం వద్ద గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకను గణంగా నిర్వహించారు .మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరై, కేక్ కట్ చేసారు.ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న పుట్టినరోజు వేడుకలు వచ్చిన మండల నాయకులు కు ముందుగా ధన్యవాదములు తెలిపారు. రాష్ట్రములో ముఖ్య మంత్రి జగన్ మోహన్ పాలన దేశానికే ఆదర్శం గా నిలుస్తుంది అన్నారు. జగనన్న పాలనతో ప్రతి కుటుంభం సంతోషం గా ఉందన్నారు. చంద్రబాబు పాలన తో ప్రజలు విసుగెత్తి పోయి ప్రజలు మళ్ళీ మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్య మంత్రి ని చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఉదయగిరి %ఎశ్రీఖ% గా ప్రజలు నన్ను దీవిస్తే నియోజకవర్గం అభివృద్ధి కి మరింత సేవచేస్తానన్నారు.కార్యకర్తలుకు ఏ సమస్య వచ్చినా అండగా నిలవాడతనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ సభ్యులు దుగ్గిరెడ్డి గురువారెడ్డి, ఎంపీటీసీ పీ సీ అల్లూరు రాజు,సొసైటీ అధ్యక్షులు గోరంట్ల తిరుపాలు,మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గా ప్రసాద్, కో అప్షన్ సభ్యులు హైదర్వలి, వెంకట్ రెడ్డి, ఈరి ప్రసాద్, సతీష్,అలీ అహ్మద్, పాముల రమణయ్య, చంద్ర మౌళి, ప్రకాశం,తదితరులు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో అంగన్వాడి ల సత్తా జగన్ కు తెలిసేలా చేస్తాం



**సీతారామపురం మేజర్ న్యూస్** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అంగన్వాడీల సత్తా జగన్ కు తెలిసేలా చేస్తామని మండల సిపిఎం నాయకులు కోడె రమణయ్య తెలిపారు. అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె 10వ రోజు సందర్భంగా సీతారామపురం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ పది రోజుల నుంచి తాము సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మేద్రు నిద్రలో ఉందని తెలిపారు. తాము కనీస వేతనం హక్కుల కోసం పోరాడుతుంటే మా హక్కులు నెరవేర్చడం పోయి వాలంటీర్లు సచివాలయ సిబ్బంది చేత దౌర్జన్యంగా అంగన్వాడి స్కూల్లో కి ప్రవేశిస్తూ తమ హక్కులు భంగం కలిగిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో వాలంటీర్లు సచివాలయ సిబ్బంది కి సైతం ఇదే గతి పడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమ చేత వెట్టి చాకిరి చేపించుకుంటూ పేరుకు టీచర్ అనే పదాన్ని చివర ఉంచి కనీస వేతనం సైతం ఇవ్వకుండా తమను ఇబ్బంది చేస్తుందని తెలిపారు. 30 సంవత్సరాల నుంచి ఉద్యోగాలు చేసుకుంటున్నా కనీస వేతనం తమకు లేదని సచివాలయ సిబ్బందికి మాత్రం ఉద్యోగుల వలె జీతాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తమను సైతం సచివాలయ సిబ్బంది పరిధిలోకి తీసుకొని వస్తే తమకు ఈరోజు ఇలా ధర్నాలు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరిమాని తమ కనీస డిమాండ్లను పరిష్కరించాలని లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేసి నిరాహార దీక్షలు సైతం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఎస్సై పదవికి ఎంపికైన కానిస్టేబుల్ సుధీర్ రెడ్డి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గాలి సుధీర్ రెడ్డి ఎస్సై పదవికి ఎంపిక అయ్యారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు వదలిన మెరిట్ లిస్ట్ లో ఆయన పేరు రావడంతో పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.స్థానిక ఎస్సై కె.శ్రీకాంత్ ఆయనకు ప్రత్యేక



హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి ఎస్సై పదవి నుండి రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదోన్నతులు పొందాలని తెలిపారు.

## కంపోస్ట్ యార్డ్ నందు జరుగుపనులను పర్యవేక్షించిన కమిషనర్ జి శ్రావణ్ కుమార్.



**కావలి మేజర్ న్యూస్** :కావలి పట్టణం మోర్ల వారిపాలెంలో జరుగుచున్న కంపోస్ట్ యార్డ్ పనులను గురువారం కావలి మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ పర్యవేక్షించారు కావలిలో పట్టణంలో ఉన్న చెత్తను తరలించి ముర్లవారిపాలెం లో కంపోస్ట్ యాడ్ లో ఉన్న ఉన్న చెత్తను శుభ్రం చేసి అక్కడ చెత్తను వేరే ప్ర ప్రదేశానికి తరలించి శుభ్రపరుస్తున్న పనులను పర్యవేక్షించి ,అక్కడ సిబ్బందిని కి తగు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఇటీవల కావలి పట్టణ ప్రజలకు ఎటువంటి అనారోగ్యాలు , ఇతర వ్యాధులు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కమిషనర్ తో పాటుమున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు చెరువు ల్లో 4 లక్షల చేప పిల్లలు విడుదల



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండల పరిధిలోని దుగరాజపట్నం,ముట్టెంబాక,దుర్గవరం,తూపిలి చెరువులలో గురువారం మత్స్యశాఖ ద్వార ఎస్సీ ఎస్టీ సొసైటీలకు సరఫరా కాబడిన చేప పిల్లలను విడుదల చేశారు.ముట్టంబాక చెరువులో వాకాడు సొసైటీ చైర్మన్ కోడూరు దామోదర్ రెడ్డి, ముట్టెంబాక సర్పంచ్ అనిల్ కుమార్ రెడ్డి మత్స్యశాఖ డెవలప్మెంట్ ఆఫీసర్ రెడ్డి నాయక్ తో కలిసి చేప పిల్లలను చెరువులోకి విడుదల చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారాన్ని ఎస్సీ ఎస్టి సొసైటీ సద్వినియోగం చేసుకోవాలని కొడవలూరు దామోదర్ కోరారు. దుగ్గరాజుపట్నం చెరువులో వైకాపా నాయకుడు మహేంద్ర, ఎఫ్ డి ఓ రెడ్డి నాయక్ తో కలిసి చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ డి ఓ రెడ్డి నాయక్ మాట్లాడుతూ వాకాడు మండలంలో నాలుగు చెరువుల్లో ఒక్కొక్క చెరువులో లక్ష చేప పిల్లలు చొప్పున,నాలుగు చెరువుల్లో నాలుగు లక్షల చేప పిల్లలను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జై హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో ప్రసాదవితరణ

**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు రంగనాయకులపేటలోని వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం నందు శనివారం రోజు ముక్కోటి ఏకాదశి శుభ పర్వదిన సందర్భంగా నెల్లూరు నగర శాసనసభ్యులు పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ ఆశీస్సులతో జై హనుమాన్ భక్త బృందం వారి ఆధ్వర్యంలో గత 8 సంవత్సరములుగా ప్రసాద వినియోగం చేసినాము అదేవిధంగా 9 సంవత్సరం కూడా చీరాల నుంచి ప్రత్యేకంగా తయారు చేయించి 55000 డ్రై ఫ్రూట్ లడ్డులు , 1000 కిలోల పులిహోర భక్తులకు ప్రసాద వితరణ చేయబడును ఈ కార్యక్రమంలో భక్త బృందం సభ్యులు - పాదర్తి బాలాజీ , పాదర్తి సాయిబాబా , బెల్లంకొండ శ్రీనివాసులు , తన్నీరు కిషోర్ కుమార్ , అఖిలాష్ , బాలసుబ్రమణ్యం , తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఆదాలకు కృతజ్ఞతలు తెలిపిన నుడా చైర్మన్ ముక్కాల



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు పార్లమెంట్ సభ్యుల, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ని నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ గురువారం సాయంత్రం ఎంపీ ఆదాల కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనను నుడా చైర్మన్ గా ప్రభుత్వం రెండవసారి అవకాశం కల్పించిన నేపథ్యంలో అందుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాకప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. రెండవసారి నుడా చైర్మన్ గా తిరిగి ఎన్నికైన ముక్కాల ద్వారకానాథ్ ను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఉన్నారు

## నరుకూరులో ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** తోటపల్లి గూడూరు మండలం నరుకూరులో గురువారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైసిపి బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆకుల మధు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేశారు. అనంతరం తోటపల్లి గూడూరు వైసిపి మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం చిరంజీవి గౌడ్ మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని రాబోయే 30 సంవత్సరాలు ఆయనే ముఖ్యమంత్రిగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలన్నా రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని జిల్లాలో సర్వేపల్లి శాసనసభ్యులుగా కాకాని గోవర్ధన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెరుకూరు శ్రీనివాసులు నాయుడు,



ఆకుల నవీన్, వినయ్, తాతా సుబ్బారావు జానా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన రెగ్యులేటరీ కమిషన్ సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** నెల్లూరు టౌన్ విద్యుత్ వినియోగదారులకు చిరకాల స్వప్నమైన 132 కెవి సబ్ స్టేషన్ కు ఇటీవలే మంజూరు స్థలంను ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేరిటీ కమిషన్ సభ్యులు ఠాకూర్ రామ సింగ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు టౌన్ లో 132 కెవి సబ్ స్టేషన్ అవసరం ఎంతో ఉందని పెరుగుతున్న జనాభా దృష్ట్యా, అలాగే రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ వినియోగం దృష్ట్యా నెల్లూరు టౌన్ కు 132 కెవి సబ్ స్టేషన్ అవసరం ఎంతో ఉందని తెలిపారు. మంజూరైన స్థలమును ఈరోజు చూడడం జరిగిందని అలాగే ట్రాన్స్కో సిబ్బంది కూడ నాతో పాటు ఇక్కడకు వచ్చారని, 132 కెవి సబ్ స్టేషన్ నెల్లూరుకి రావడం నాకు చాలా సంతోషంగా ఉందని ఈ 132 సబ్ స్టేషన్ మంజూరుకు అన్నివిధాల సహకరించిన ఎనర్జీ సెక్రటరీ కె.విజయానంద్ కి మరియు స్థల సేకరణకు అడిగిన వెంటనే సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కి అందరూ కలిసికట్టుగా పనిచేసి 132 కె.వి. సబ్ స్టేషన్ సాధించినందుకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ , ట్రాన్స్ కో ఎస్.ఈ. శ్రీనివాస్ నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్, మధు,కిరణ్ అసిస్టెంట్ ఇంజనీర్ దామోదర్ పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు . ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం సీఎం జగన్ జన్మదినం సందర్భంగా నాయుడుపేట పట్టణంలో స్థానిక వైసీపీ నాయకులు జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసిపి నాయకులతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి నవరత్నాల్లో భాగంగా సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అందించి ప్రజలు మన్ననలను పొందారని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి చేసి రాష్ట్ర అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, మాజీ ఎన్డీసీసీబీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ధారా రవి దువ్వూరు లక్ష్మీనారాయణరెడ్డి, షేక్ షబీర్, కావేరి పాకం అశోక్ కుమార్,చదలవాడ కుమార్, వైసీపీ మహిళా రాష్ట్ర కార్యదర్శి ఈదా రత్న శ్రీ, పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య,వైసీపీ నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి,పేట చంద్రారెడ్డి అన్నమే

## అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి జంటగా నటించిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ చుడండి,

**విలువైనబహుమతులుగెల్చుకోండి, ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో!**




నెల్లూరు, డిసెంబర్ 20: వారం వారం సరికొత్త సినిమాలను అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందకు సిద్ధమైంది. కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించనుంది. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరోనవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి డిసెంబర్ 24, ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథ లండన్ కు చెందిన మాస్టర్ చెఫ్ అయిన అన్వితా రవళి శెట్టి (అనుష్క శెట్టి పాత్ర) జీవితం చుట్టూ తిరుగుతుంది. పెళ్లి కాకుండానే తల్లి కావాలని నిశ్చయించుకుని, స్టాండప్ కమెడియన్ సిద్ధు పొలిశెట్టి (నవీన్ పోలిశెట్టి)ని తన బిడ్డకు తండ్రిగా ఎంచుకుంటుంది. అన్విత ఉద్దేశం తెలియని సిద్ధూ ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ఉద్దేశాల గురించి తెలుసుకుని షాక్ అవుతాడు. సిద్ధూ అన్విత నిర్ణయానికి అంగీకరిస్తాడా? అన్విత ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమేమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. అన్విత ప్రయాణం తప్పకుండా అందరి హృదయాలను హత్తుకుంటుంది.

అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో మురళీశర్మ, అభినవ్ గోమఠం, నాజర్, సోనియా దీప్తి, జయసుధ, తులసి, మహేష్ఆచంట, భద్రం తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. మహేష్ బాబు పి దర్శకత్వం,యూవీ క్రియేషన్స్నిర్మాణంలోలో రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించింది. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానున్న ఈ సినిమాను మీరూ మిస్సవకండి!వరల్డ్టెలివిజన్ప్రీమి యర్నుమరింతఉత్సాహపరిచేవిషయంఏమిటంటే, జీతెలుగు లోసినిమాప్రసారం సమయంలో, ఛానల్ఒకఆకర్షణీయ మైనపోటీ ని నిర్వహిస్తోంది. సినిమాప్రసారం అంతటాప్రేక్షకులుఐదు ప్రశ్నలకుసమాధానంఇవ్వాల్సిఉంటుంది.ఈకాంటెస్ట్లోపాల్గొనేందుకువీక్షకులుక్యూఆర్కోడ్నుస్కాన్చేయవచ్చులేదాఇచ్చిననంబర్కుమిస్డ్కాల్ఇవ్వవచ్చు. ప్రతిప్రశ్నతరువాత లక్కీవిజేతలకు అద్భుతమైన బహుమతులుఅందజేస్తారు.మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఈ ఆదివారం సాయంత్రం 6గంటలకు జీ తెలుగులో మాత్రమే, తప్పక చూడండి!